ప్రజాశక్తి

బుధవారం 2 ఆగస్టు 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు

- జగనన్న సురక్షలో 'ప్రకాశం'కి 6వ స్థానం
- కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా ప్రజల గడప వద్దే ప్రభుత్వ సేవలను అందించినట్లు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. 99.52 శాతం సేవలు అందించడం ద్వారా రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా ఆరో స్థానంలో నిలిచిందన్నారు. జూలై ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు సచివాలయాల స్థాయిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం వివరాలను మంగళవారం ఆయన జెసి కె.శ్రీనివాసులుతో కలిసి ప్రకాశం భవనంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో జిల్లాలోని మొత్తం 719 సచివాలయాల పరిధిలో ప్రతి సోమ, బుధ, శుక్రవారాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 4,63,919 విజ్ఞప్తులు వచ్చాయని, వీటిలో 4,61,521 అర్జీలను పరిష్కరించామన్నారు. కొందరు ఇళ్లకు తాళాలు వేసి పొరుగు ఊర్లకు వెళ్లడంతో పూర్తి స్థాయిలో అర్జీలు పరిష్కారం కాలేదని, వాటిని కూడా త్వరలోనే పరిష్కరించి వారికి అవసరమైన ప్రభుత్వ సేవలను అందిస్తామని తెలిపారు. జిల్లాలో తాగు నీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాకు 1.5 టిఎంసిల నీళు సాగర్ నుంచి వచ్చాయని, వాటిని ప్రధానంగా మంచినీటి ట్యాంకులను 90 శాతం నింపటం జరుగుతుందన్నారు. రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్, పోలీస్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ ఉషారాణి పాల్గొన్నారు.

కార్మిక నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు

కార్మికులను ఈడ్చేసి.. నేతలను అరెస్టు చేసి..

▶ 8లో

ముగిసిన యువగళం

- జిల్లా సరిహద్దుల్లో వీడ్కోలు పలికిన ఉమ్మడి జిల్లా నేతలు
- అందరినీ ఆప్యాయంగా కౌగిలించుకొని అభినందనలు తెలిపిన లోకేష్

లోకేష్‌కు వీడ్కోలు పలుకుతున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తూ.. ధరలు.. భారాలు.. ఇతర ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్ర జిల్లాలో విజయవంతంగా ముగిసింది. 17 రోజుల పాటు 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 220 కిలోమీటర్లు నిర్విరామంగా సాగింది. గత నెల 15న రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద జిల్లాలోకి కందుకూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన ఆయనకు జిల్లా నేతలు ఘన స్వాగతం పలికారు. వివిధ వర్గాల నుంచి మంచి స్పందన, మద్దతు వచ్చింది. పార్టీ నేతలు దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ప్రతి నియోజకవర్గంలో రెండు రోజుల పాటు గడిపారు. ఒక రోజు పూర్తిగా పాదయాత్రకే పరిమితం కాగా.. ఒకరోజు బహిరంగ సభలను నిర్వహించారు. జనసమీకరణపై నేతలు భారీగానే దృష్టి సారించారు. స్వచ్ఛందంగానూ పార్టీ శ్రేణులు కదిలాయి. 'సైకో జగన్ పోవాలి–సైకిల్ రావాలి' అనే నినాదాలు మార్మోగాయి. లోకేష్ జిల్లాలో జరిగిన సభల్లో సిఎం జగన్‌పైనా.. ధరలు, భారాలు, జిల్లాలో సమస్యలతో పాటు స్థానిక వైసిపి ఎమ్మెల్యేల అవినీతిపై ధ్వజమెత్తారు. దీంతో ఆయన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. వైసిపి నేతలు మరుసటి రోజునే వివరణలు ఇచ్చుకోవాల్సి వచ్చింది. కనిగిరి ఎమ్మెల్యేను మనీ మధుసూధన్ యాదవ్‌గానూ, ▶ 5లో

43

ప్రజాశక్తి కి వార్షికోత్సవ శుభాకాంక్షలు..

అక్షరం.. అక్షరం అభ్యుదయం తో...
అనునిత్యం ప్రజల పక్షమై.. ప్రభుత్వాలకు, ప్రజలకు
మధ్య వారధిగా..ప్రజలగొంతుకకు ప్రత్యామ్నాయ వాణిగా...
అక్షర సమరం సాగిస్తున్న ప్రజాశక్తికి, విలేకరులకు, సిబ్బందికి
ఆదరిస్తున్న పాఠకలోకానికి ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా
శుభాకాంక్షలు తెలుపుతూ...

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
అద్దంకి, బాపట్ల జిల్లా.

43

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఉత్తమశిక్షణ అత్యుత్తమ క్రమశిక్షణ

విద్యారంగంలో 28 సంవత్సరాల అనుభవంతో... నిలకడతో కూడిన ఫలితాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచి..
మార్టూరు పరిసర ప్రాంత తల్లిదండ్రుల ఆదరాభిమానాలను చూరగొన్న విద్యా సంస్థ రాయల్ స్కూల్

రాయల్ కిడ్స్
Nursery, LKG & UKG

రాయల్ ప్రైమరీ స్కూల్
I to V ఇంగ్లీష్ మీడియం

రాయల్ హైస్కూల్
VI to X ఇంగ్లీష్ మీడియం

రాయల్ హై స్కూల్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిన విద్యా సంస్థ)
మార్టూరు - బాపట్ల జిల్లా

ఎల్లప్పుడూ అగ్రస్థానంలోనే..

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థాపించిన నాటి నుండి సంచలన విజయాలు సాధిస్తున్న విద్యా సంస్థ

రాయల్ స్టూడెంట్స్ రియల్ విన్నర్స్

మంచి ఫలితాలు సాధించడం అంటే
ఒక్కరికో ... ఇద్దరికో కాదు ....
విద్యార్థులందరినీ అగ్రస్థానంలో నిలబెట్టడం
అని నమ్మిన సంస్థ ... రాయల్ విద్యా సంస్థ

పి. రవీంద్రబాబు M.Tech
సెక్రటరీ & కరస్పాండెంట్, రాయల్ ఎడ్యుకేషనల్ సొసైటీ
మార్టూరు,బాపట్ల జిల్లా ఫోన్: 08404 - 271135

అనుభవం.. అంకితభావం.. క్రమశిక్షణలకు నిలువెత్తు నిదర్శనం.. రాయల్ ఫలితాలు

తెల్ల పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

తెల్ల పశువులలో వచ్చే ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళ వారం బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి వలన గత సంవత్సరం రైతులు బాగా నష్టపోయారని అన్నారు. తెల్ల పశువులు ఉన్న రైతులందరూ వారి పశువులన్నింటికీ టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు. నరసాయపాలెం గ్రామంలో సురభి గోశాలను సందర్శించి అక్కడ ఉన్న ఆవులకు టీకాలను వేయించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం రైతులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేస్తోందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల బాపట్ల సహాయ సంచాలకులు డాక్టర్ టి శంకర్రావు, వెదుళ్లపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ బి గోపికృష్ణ, నరసాయపాలెం గ్రామీణ పశు వైద్యశాల అధికారి జెవిక కె శివవెంకట సుబ్బారావు, సురభి గోశాల నిర్వాహకులు కల్లం హరినాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకా వేస్తున్న పశు వైద్యుడు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.604/2022

వరికుంట్ల చెన్నయ్య ....వాది
వర్సెస్
మిటికల క్రిష్ణకిశోర్ .... ప్రతివాది టు,

ప్రతివాది చిరునామా :
మిటికల క్రిష్ణకిశోర్ తండ్రి బాలగురవయ్య వయస్సు: 31సం॥లు, హిందు, ప్రయివేటు ఎంప్లాయి, డోర్.నెం.4-38, అక్కపల్లి గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని ప్రతివాదులు దావా పరిహారం రాగోరి మీపై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 25-08-2023వ తేదిన యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30 గం.లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని మీరు పై కోర్టులో హాజరై నీ క్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
స్థలం : గిద్దలూరు
తేది:01-08-2023
శ్రీ డి.సిద్దయ్య
వాది తరపు అడ్వకేటు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.8897214930

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.547/2017

శిరిగిరి వెంకటేశ్వర్లు వగైరా ......వాదులు
వర్సెస్
శిరిగిరి చిన్న శ్రీనివాసులు వగైరా .... ప్రతివాదులు
టు,

4వ ప్రతివాది:
శిరిగిరి శ్రీనివాసులు తండ్రి లేట్ చిన్నవెంకటస్వామి 57సం॥లు, హిందు, ప్రవేటు ఉద్యోగం, కాగితాలగూడెం గ్రామం, కంభం మండలం ప్రకాశం జిల్లా.
ప్రస్తుతం : డోర్.నెం.238, సంజీవగాంధి నగర్, షాపూరు, జీడిమెట్ల, హైదరాబాద్.

పై నెంబరు దావాలోని షెడ్యూలు భూమిని నాలుగు సమ భాగములుగా విభజించి వాదులు వారి యొక్క వాటాను ప్రత్యేక స్వాధీనము పొందుటకు మీ వగైరా పైన భాగపంపిణీ పరిహారము పొందగోరి మీపైన దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది:04.08.2023న ఉదయం 10:30 ని.లకు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ క్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
స్థలం : గిద్దలూరు
తేది:01-08-2023
శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు
వాదులపరం అడ్వకేటు,
గిద్దలూరు.
సెల్ నెం.9866802375

పేపరు ప్రకటన
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.39/2022
ఇన్
ఓ.ఎస్.నెం.479/2018

ఎ.సంజీవరెడ్డి అలియాస్ ఆలమూరి సంజీవరెడ్డి ...... డి.హెచ్.ఆర్
వర్సెస్
వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి .... జె.డి.ఆర్

జె.డి.ఆర్ చిరునామా:
వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి డోర్ నెం.12, బావాపురం గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.
కేరాఫ్. కలగొట్ల గురవయ్య తండ్రి గురవయ్య, శ్రీవీర్రబ్రహ్మేంద్ర డిగ్రీ కాలేజి,కొమరోలు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు పిటిషన్‌లోని డి.హెచ్.ఆర్, పిటిషన్ పరిహారం రాగోరి మీపై అమలు అర్జీ పిటిషను దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 29.08.2023వ తేదిన యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30 గం.లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని మీరు పై కోర్టులో హాజరై నీ క్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
స్థలం : గిద్దలూరు
తేది:01-08-2023
శ్రీ డి.సిద్దయ్య
వాది తరపు అడ్వకేటు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.8897214930

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం.5/2021
ఐ.ఏ.నెం. 112/2015
ఓ.యస్.నెం. 3/1977

అనంతరాజు వెంకటశేషమ్మ..డి.హెచ్.ఆర్./పిటీషనర్
మరియు
కొణికి శ్యామలాదేవి మరియు 14 ఇతరులు
...జె.డి.ఆర్./రెస్పాండెంట్లు

To
రాజుపాలెం ఆంజనేయులు, S/o. సీతారాం, ఇంకొల్లు గ్రామం, ఆర్-7
కొణికి సరోజిని, భర్త సత్యం, బాపట్ల నివాసం : ఆర్-14

పై నంబరు ఐ.ఏ.నెం.5/2021లో పై కోర్టు నుంచి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను పై చూపిన రెస్పాండెంట్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ది.16-8-2017న పై ఆర్-7, ఆర్-14 స్వయంగాగానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తమ అక్షేపణలు తెలియజేసుకొనవలసినది. అలా చేయని పక్షములో వాళ్ళ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

చీరాల
తేది 29-07-2023.
వాయిదా తేది. (16-8-2023.)

బి.యన్.మూర్తి
అడ్వకేట్, చీరాల.
B.S.N.L Office Road
CHIRALA-523155
Cell: 9346711020

పేపరు ప్రకటన
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.52/2023

బోయపాటి రాంప్రసాదు ....వాది
వర్సెస్
అయ్యపురాజు రాజేంద్రకుమార్ .... ప్రతివాది టు,

అయ్యపురాజు రాజేంద్రకుమార్ తండ్రి చలపతిరావు, వయస్సు 48సం॥లు, హిందు, వ్యాపారం, బ్రహ్మణ స్ట్రీట్, కొమరోలు గ్రామం, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని ప్రతివాదులు దావా పరిహారం రాగోరి మీపై దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 02-08-2023వ తేదిన యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10.30గం॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని మీరు పై కోర్టులో హాజరై నీ క్షేపణలుంటే తెలుపుకొనవల యును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
స్థలం : గిద్దలూరు
తేది:01-08-2023
శ్రీ డి.సిద్దయ్య
వాది తరపు అడ్వకేటు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.8897214930

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ షాజీద్‌బాబా S/o అబ్దుల్ ఖాదర్ గారి వల్ల సంజాయిషీ పొంది.ఇచ్చిన నోటీసు. నా క్లయింట్ అయిన షాజీద్ బాబా S/o అబ్దుల్ ఖాదర్ గారికి సంబంధించిన రిజిస్టర్ డాక్యుమెంట్స్ అయిన SRO. గిద్దలూరుకు సంబంధించిన Regd. Doct. No. 122/2006, 123/2006, 124/2006 సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. అవి దొరకనందున, సదరు విషయమై గిద్దలూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు నమోదైనది. సదరు డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన ఎడల క్రింది అడ్రెసుకు తెలుపగలరు. సదరు డాక్యుమెంట్స్ దుర్వినియోగ పరచిన ఎడల నాక్లయింట్ బద్ధుడు కాదు. అట్టి వారిపై తగు చర్యలు తీసుకొనబడును.

ఇట్లు
అనిశెట్టి వెంకటరాంబాబు,
అడ్వొకేట్, ఆర్.ఓ.బి.రోడ్, చీరాల.
సెల్ నెం. 9346681115.

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం.436/2022

బిట్వీన్
మారెళ్ళ పద్మ ....వాది
అండ్
బావన సురేష్ ..... ప్రతివాది
టు
బావన సురేష్, తండ్రి చిన్న కోటయ్య, నివాసం : అమ్మనబ్రోలు గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావా లో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు తీసుకొననందున కోర్టు వారు మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తం తేది 24.08.2023 కు వాయిదా వేసి సదరు వాయిదా ను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు.లేని యెడల మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 24-08-2023
ఇట్లు
గుడిపూడి సురేంద్ర
ఎం.ప్రమోద్
జె అనిల్ కుమార్
వాది తరపున న్యాయవాదులు
ఒంగోలు,ప్రకాశం జిల్లా

ఒరిజనల్ దస్తావేజులు పోయినవి

పెద్దారవీడు మండలం సుంకేసుల గ్రామానికి చెందిన కాకి అల్లూరిరెడ్డి తండ్రి: యోగిరెడ్డి నకు చెందిన మార్కాపురం పట్టణంలోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల ఎదురు గల సర్వే నెంబర్ 436లో 120 చ.గ. స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. సుంకేసుల గ్రామం నుంచి పెద్దారవీడుకు మోటార్ సైకిల్‌పై వస్తుండగా మార్గ మధ్యలో జారిపోయినవి. దస్తావేజు నెం: 4448. ఎవరికైనా దొరికినయెడల తమకు అందజేయగలరు.

కాకి అల్లూరిరెడ్డి
సెల్: **8688414922.**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : ONGOLE
DISPUTE NO-10/2023

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman)
.... DISPUTANT
Vs
1) ALAMPURI VENKATESWARLU S/o CHINNA ANKAIAH, aged about 40 years, H.No. 4-4-550-A, NEAR A.B.C. SCHOOL, PODILI ROAD, DARSI, PRAKASAM (Dt) ,CELL: 9618839058.
2) ALAMPURI CHINNA ANKAIAH S/o KONDAIAH, aged about 59 years, R/o HE IS WORKING AS A OFFICE ATTENANT, ANDHRAPRAGATHI GRAMEENA BANK R/o KURICHEDU (VI) & (MD) DARSI, PRAKASAM (DIST) CELL: 9642667910.
3) KALLA KUNTA MALAKONDAIAH S/o KONDAIAH, AGED ABOUT 50 YEARS, BABU NAGAR, GOVT TEACHER, MPP SCHOOL, TIMMAYAPALEM (VI) DARSI, (MD), PRAKASAM (DIST) CELL: 9951161611.
4) MUKKU VENKATA RAMANAIAH S/o SESHAIAH, AGED ABOUT 50 YEARS, H.No. 6-1123, KURICHEDU ROAD, DARSI, PRAKASAM (DIST)
.... OPPONENTS

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 2,10,181-00/- with subsequent interest and costs and the matter stands posted to on 16-08-2023 at TIME 10:30 A.M for your appearance on the day you may appear personally before the Honourable Deputy Registrar of chits Ongole. AT 10:30 A.M. Failing witch the suit will be heard and determined in your absence Exparte As per Law.
Place:- Ongole
(BY DEPUTY REGISTRAR OF CHITS ORDER)

గ్రామ పంచాయితీ కార్యాలయం,పోతినవారిపాలెం గ్రామము,
కారంచేడు మండలం, బాపట్ల జిల్లా

ఆర్.ఓ.సి. నెంబర్ 02/2023 **టెండరు ప్రకటన** తేది: 01-08-2023

బాపట్ల జిల్లా, కారంచేడు మండలం, పోతినవారిపాలెం గ్రామ పంచాయితీలో తేది. 01-07-2023 సంవత్సరం నుండి 30-6 -2024 వ సంవత్సరం వరకు ఒక సంవత్సర కాలానికి పనిచేయుటకు గాను ఈ దిగువ తెల్పిన సిబ్బంది పనిచేయుటకు సీలు వేసిన టెండరు తేది: 05-08-2023 ఉదయం 10.00 గం. లకు వరకు ఈ దిగువ సంతకం దారు వద్ద గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని పోతినవారిపాలెం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద స్వీకరించబడును. సదరు సీలు వేసిన టెండరు అదే రోజు అదే ప్రదేశములో ఉదయం గం. 10.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తిగలవారు ఆయా అయిటంకు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించి టెండరులో పాల్గొనవచ్చును, ధరావత్తు చెల్లించని మరియు సకాలంలో దాని టెండరు స్వీకరించబడవు. ఏ కారణం చూపకుండానే టెండరు వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పంచాయితీ కార్యదర్శికి అధికారం కలదు. మిగిలిన విషయాలు ఆఫీసు పనివేళలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	సరఫరా వివరములు	చెల్లించవలసిన ధరావతుమొత్తం రూ/-
1)	01-07-2023వ సం.నుండి 30-06-2024 సం.వరకు ట్రాక్టర్ కాక్ రోజువారి కూలి పై పనిచేయుటకు	రూ.100/-

గమనిక:- 1. పంచాయితీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు మాత్రమే చెల్లింపులు చేయబడును.
2. టెండర్లకు సంబంధించిన ఏ విషయంలో నైనను, ఏ న్యాయస్థానంలో ఫిర్యాదు చేయరాదు.
3. పంచాయితీ కార్యదర్శి గారిచే ఎప్పటికప్పుడు జారీ చేయబడు ఆదేశాలను టెండరుదారు తప్పక పాటించవలెను.

ఇట్లు
సం/- కే. జ్యోత్స్న
పంచాయితీ కార్యదర్శి
పోతినవారిపాలెం
కారంచేడు మండలం,బాపట్ల జిల్లా

గ్రామ పంచాయితీ కార్యాలయం,యనమదల గ్రామము,
యద్దనపూడి (మం), బాపట్ల (జిల్లా)

ఆర్ఓసి నెం06/2023 **టెండరు ప్రకటన** తేది:-01-08-2023

బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం యనమదల గ్రామ పంచాయితీలో తేది 01-07-2023వ సంవత్సరం నుండి 30-06-2004 సంవత్సరం వరకు ఒక్క సంవత్సర కాలానికి పని చేయుటకు ఈ దిగువ తెలిపిన సిబ్బంది పని చేయుటకు సీలు వేసిన టెండర్లను తేది 07-08-2023 ఉదయం 11.00 గంటల వరకు ఈ దిగువ సంతకం దారు వద్ద గాని లేక అనుమతి పొందిన వారిచే గాని యనమదల గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద స్వీకరించబడును. సదరు సీలు వేసిన టెండర్లను అదే రోజు అదే ప్రదేశంలో ఉదయం 11.30 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును. ఆసక్తి గల వారు ఆయా అయిటంకు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించి టెండరులు పాల్గోనవచ్చును. ధరావత్తు చెల్లించని మరియు సకాలంలో రానీ టెండర్లు స్వకరించబడవు .ఏ కారణం చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు పంచాయితీ కార్యదర్శికి అధికారం కలదు. మిగిలిన విషయాలు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకొన వచ్చును.

వ.నెం	సరఫరా వివరములు	చెల్లించవలసిన ధరావతుమొత్తం రూ/-
1)	01-07-2023వ సం.నుండి 30-06-2024 సం.వరకు (బిల్లు కలెక్టర్) రోజు వారి కూలిపై పని చేయుటకు	రూ.100/-
2)	01-07-2023వ సం.నుండి 30-06-2024 సం.వరకు ఎలక్ట్రీషియన్ రోజు వారి కూలిపై పని చేయుటకు	రూ.100/-
3)	01-07-2023వ సం.నుండి 30-06-2024 సం.వరకు స్వీపర్ రోజు వారి కూలిపై పని చేయుటకు	రూ.100/-
4)	01-07-2023వ సం.నుండి 30-06-2024 సం.వరకు సైడ్ డ్రైన్ క్లీనర్ రోజు వారి కూలిపై పని చేయుటకు	రూ 100/-
5)	01-07-2023వ సం.నుండి 30-06-2024 సం.వరకు ఆర్.ఓ (R.O) ప్లాంట్ మెయింటెనర్ రోజు వారి కూలిపై పని చేయుటకు	రూ 100/-

గమనిక:- 1)పంచాయితీ నిధులు సమృద్ధిగా ఉన్నప్పుడు మాత్రమే చెల్లింపులు చేయబడును.
2) టెండర్లకు సంబంధించిన ఏ విషయంలో నైనా ఏ న్యాయస్థానంలో ఫిర్యాదు చేయరాదు.
3)పంచాయితీ కార్యదర్శి గారిచే ఎప్పటికప్పుడు జారీ చేయబడు ఆదేశాలను టెండరుదారు తప్పక పాటించవలెను.

ఇట్లు
సం/- అత్తంటి రాణి
పంచాయితీ కార్యదర్శి
యనమదల గ్రామం
యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా.

అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పిసిపల్లి

నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పిసిపల్లి ప్రభుత్వ వైద్యశాలలో నులిపురుగుల నివారణకు చేపట్ట వలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ ఎ.నాగరాజలక్ష్మీ పాల్గొన్నారు.

విద్యావ్యాపారాన్ని ముమ్మరం చేస్తున్న ప్రభుత్వం

- పలువురు విద్యార్థి సంఘ నాయకుల విమర్శ
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తాము అధికారంలోకి వస్తే అందరికీ ఉచిత విద్యను అందిస్తానని కొలువుదీరిన జగన్ ప్రభుత్వం మొత్తం విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేస్తున్నారని పలు విద్యార్థి సంఘ నాయకులు విమర్శించారు. వైద్య విద్యలో 50 శాతం సీట్లు ప్రైవేట్ కళాశాలు అమ్ముకునే విధంగా జగన్ ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవోలు 117,118 వెనక్కి తీసుకోవాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఒంగోలులోని ఎల్బిజి భవనంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ మార్కాపురానికి కేటాయించిన మెడికల్ కాలేజీ వెంటనే ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్. రాజశేఖర్, విద్యార్థి యువజన జెఎసి రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వైద్య విద్యారంగంలో వ్యాపారం మొదలుపెట్టిందన్నారు. మెడికల్ విద్యార్థుల విషయంలో జగన్మోహన్ రెడ్డి వెనక్కి తగ్గకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వినోద్

లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు

లోకేష్‌కు స్వాగతం పలికిన నరేంద్రవర్మ

ప్రజాశక్తి బాపట్ల

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో మంగళవారం బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాదయాత్రలో పాల్గొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో పాదయాత్ర ప్రవేశించాక వినుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వి.ఆంజనేయులు, జిల్లాలో నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లతో కలిసి లోకేష్‌కు నరేంద్ర వర్మ ఘన స్వాగతం పలికినట్లు ఇక్కడి పార్టీ వర్గాలు తెలిపాయి.

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం.439/2022

బిట్వీన్
మారెళ్ళ జనార్ధనరావు .... వాది
అండ్
బావన సురేష్ ..... ప్రతివాది
టు
బావన సురేష్, తండ్రి చిన్న కోటయ్య, నివాసం : అమ్మన బ్రోలు గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు తీసు కొననందున కోర్టు వారు మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తం తేది 08.08.2023 కు వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియ జేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 08-08-2023 ఇట్లు
గుడిపూడి సురేంద్ర
ఎం.ప్రమోద్
జె అనిల్ కుమార్
వాది తరపు న్యాయవాదులు
ఒంగోలు,ప్రకాశం జిల్లా

In The Court Of The Hon'ble Senior Civil Judge Court : Kandukur
E.P.No. 48/2019
O.S.No. 156/2016

Between:-
Tanneeru Venkaiah ... D.H.R./Plaintiff
Vs
Bellamkonda Lakshmi & 2 Others ... D.H.R./Defendant

పబ్లిక్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయినటువంటి తన్నీరు వెంకయ్య తనకు బెల్లంకొండ రాజారావు (లేట్) వద్ద నుండి రావలసిన బాకీ మొత్తంనకు, అతని వారసులు అయిన బెల్లంకొండ లక్ష్మీ (భార్య) మరియు వారి కుమారులపై దావా వేసి రూ.4,80,000/- డిక్రీ పొంది ఉన్నారు. సదరు డిక్రీ వసూలు నిమిత్తం సదరు బెల్లంకొండ రాజారావు (లేట్) తాలుకు ఉమ్మడి కుటుంబ ఆస్తి నుండి తనకు సంబంధించి భాగం ఆస్తిని వేలం జరుపుటకు కోర్టు వారు నిర్ణయించినారు. కావున సదరు వేలం నందు ఆస్తిని పాడు కొనుటకు ఆసక్తి ఉన్న వారు తేది: 28-08-2023 న ఉదయం 10.30 నిమిషములకు కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జరుగు వేలం పాట నందు పాల్గొన వలసినదిగా కోరుచున్నాను.

షెడ్యూలు ఆస్తి వివరములు

అయిటం-1: మాలగుంటపాడు గ్రామం, పట్టా నెం.177, సర్వే నెం.74/5 పూర్తి విస్తీర్ణం య3-26 సెంట్లు, అనుభవ హక్కు య 0-10 సెంట్లుకు హద్దులు: తూర్పు: ట్రంకు రోడ్డు, దక్షిణం: పి. వెంకటేశ్వర్లు భూమి, పడమర: రేగులగుంట చెరువు, ఉత్తరం: బెల్లంకొండ అంకమ్మ స్థలం.

అయిటం-2: మాలగుంటపాడు గ్రామం, పట్టా నెం.177, సర్వే నెం. 74/5, పూర్తి విస్తీర్ణం య3-26 సెంట్లు, అనుభవ హక్కు య 0-10 సెంట్లుకు హద్దులు: తూర్పు: ట్రంకు రోడ్డు, దక్షిణం: గాదంశెట్టి వెంకట శేషగిరి రావు స్థలం, పడమర: రేగులగుంట చెరువు, ఉత్తరం: పి. రాఘవాచార్యుల భూమి.

(పై రెండు అయిటంలు కలసి రాజారావుకు సంబంధించిన య0.05 సెంట్లు స్థలం మాత్రమే)

డి.హెచ్.ఆర్. విలువ:- రూ.4,00,000/-
అమీనా విలువ:- 7,50,000/-
మార్కెట్ విలువ:- 7,26,000/-
తేది: 01-08-2023

కె.మల్లిఖార్జున రావు
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది
కందుకూరు.

ఇళ్ల నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పరిశీలించారు. మండలంలోని గుదేవారి పాలెం సచివాలయం పరిధిలోని చింతల పాలెం గ్రామంలో ప్రధానమంత్రి అవాస్ యోజన, నవరత్నాలు, పేదలందరికీ ఇల్లు కార్యక్రమం క్రింద నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం స్థానిక అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. పెదచెర్లపల్లి పిహెచ్‌సిలో వైద్య సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు. ఆగస్టు 10న నిర్వహించబోయే నేషనల్ డీవార్మింగ్ డే సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, హౌసింగ్ ఏఇ, ఎంఇఓ, మెడికల్ ఆఫీసర్, పంచాయతీ సిబ్బంది, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎంపిటిసికి గాయాలు

ప్రజాశక్తి-కొమరోలు: మండల పరిధిలోని తాటిచెర్ల ఎంపిటిసి కామూరి శ్రీనివాసరెడ్డికి రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున శ్రీనివాసరెడ్డి గుంటూరు నుంచి కొమరోలుకు కారులో వస్తున్న సమయంలో కారు కొమరోలు మండలం ఎడమకల్లు క్రాస్ రోడ్డు వద్దకు రాగానే అదుపుతప్పి ఓ చెట్టును ఢీ కొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ శ్రీనివాసరెడ్డికి కొమరోలులో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ప్రొద్దుటూరుకు తరలించారు.

'గంజాయి' కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామం వద్ద అక్రమంగా గంజాయి అమ్ముతున్న ఐదుగురు ముద్దాయిల నుండి పోలీసులు 5 కేజీల గంజాయిని స్వాధీన పర్చుకున్నారు. రేపల్లె డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల ఎస్పి వకుల్ జిందాల్‌కు వచ్చిన సమచారం మేరకు ఐలవరం బస్టాండ్ వద్ద గంజాయి విక్రయిస్తున్న చీరాలకు చెందిన ప్రస్తుతం గుంటూరులో నివాసం ఉంటున్న మేలం బిందు, భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన గోవాడ భానుప్రసాద్, తెనాలి మండలం కొలకలూరుకు చెందిన షేక్ అరిఫా, షేక్ సైఫా, గుంటూరు హౌసింగ్ బోర్డుకు చెందిన చుక్కా శ్రీకాంత్‌ల నుండి గంజాయిని స్వాధీనం చేసుకుని ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నామన్నారు. మేలం బిందు తన భర్త సుధాకర్‌ను వదిలేసి విడిగా ఉంటూ వీరాంజనేయులు అనే వ్యక్తితో సహజీవనం చేస్తున్నది. వీరాంజనేయులు జిరాక్స్ సెంటర్లో పని చేస్తూ వచ్చే జీతం చాలక విశాఖ ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి గుంటూరులో బిందుతో కలసి అమ్ముతుంటారు. ఈ నేపథ్యంలో జూన్ 20 వ తేదీన గంజాయి కొనుగోలుకు ఏజెన్సీకి వెళ్లి కెడి పేటలో పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్ళాడు. కాగా ముద్దాయిలలో మిగిలిన వారు గంజాయి కావాలని బిందును అడిగారు. ఐలవరం వచ్చి బస్టాండ్ వద్ద విక్రయిస్తుండగా మాటు వేసి పట్టుకున్నట్లు డిఎస్పి తెలిపారు. కార్యక్రమంలో రేపల్లె సిఐ ఎం.నజీర్ బేగ్, ఎస్ఐ జె.నాగరాజు, తహశీల్దార్ వెంకటేశ్వరరావు ఉన్నారు.

మహారాజశ్రీ తెనాలి 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.30/2023

బిట్వీన్:
Neelisetty Hanumantha Rao ...వాది
ఎదిరి
Doradla Suresh ...రెస్పాండెంట్
To,
Doradla Suresh S/o Late Venkata Rao, Do.No.10-55-3A, Near Lakulu, Inturu Post, Amarthaluru Mandal, Bapatla Dist.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్సు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.08-08-2023వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా:08-08-2023
Potturi Nagendram
వాది తరపు అడ్వకేట్,
తెనాలి,
సెల్ నెం.9030561113

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO 546/2020
IN
O.S.NO 155/2020

ధూళిపాళ్ళ రాధారాణి .....పిటిషనర్/వాది
వర్సస్
కాకర్ల రాజమ్మ (R1)
కాకర్ల శ్రీనివాస్ (R2) ..రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To
రెస్పాండెంట్లు / ప్రతివాదుల చిరునామా
1) కాకర్ల రాజమ్మ భర్త లేట్ సుబ్బయ్య, వయస్సు 70 సంవత్సరాలు, హిందూ, గృహిణి
2) కాకర్ల శ్రీనివాస్ తండ్రి లేట్ సుబ్బయ్య, వయస్సు 38 సంవత్సరాలు, హిందూ, RMP డాక్టర్
ఇరువురి శాశ్వత నివాసం : అద్దంకి గ్రామం, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం : రామ మందిరం దగ్గర, కాశేశ్వర రావు మార్కెట్, 1 టౌన్, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా.

పై నెంబరు దావాలో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 01-09-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01-08-2023 ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
పిటిషనర్/వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9393442442

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO : 155/2020

ధూళిపాళ్ల రాధారాణి ....వాది
వర్సస్
కాకర్ల రాజమ్మ (D1)
కాకర్ల శ్రీనివాస్ (D2) .... ప్రతివాదులు
To
ప్రతివాదుల చిరునామా
1) కాకర్ల రాజమ్మ భర్త లేట్ సుబ్బయ్య, వయస్సు 70 సంవత్సరాలు, హిందూ, గృహిణి
2) కాకర్ల శ్రీనివాస్ తండ్రి లేట్ సుబ్బయ్య, వయస్సు 38 సంవత్సరాలు, హిందూ, RMP డాక్టర్
ఇరువురి శాశ్వత నివాసం : అద్దంకి గ్రామం, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం : రామ మందిరం దగ్గర, కాశేశ్వర రావు మార్కెట్, 1 టౌన్, విజయవాడ సిటీ, కృష్ణా జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 01-09-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01-08-2023 ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్రప్రదేశ్
సెల్ నెం. 9393442442

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 13/2019

గద్దల షాలేంరాజు ....వాది
వర్సస్
షేక్ రహమతుల్లా .. ప్రతివాది
To
షేక్ రహమతుల్లా తండ్రి పీరావలి, వయస్సు 50 సంవత్సరాలు, ముస్లిం, కొంగలవీడు రోడ్డు, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది మీ నుండి దావా ప్రొంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 04/08/2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 01-08-2023 ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్,
శ్రీ బి.డి గిరి.
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 404/2022

నన్నెబోయిన శ్రీనివాసులు ....వాది
వర్సస్
బుద్దుల బాబు ..ప్రతివాది
To
ప్రతివాది చిరునామా
బుద్దుల బాబు తండ్రి లేట్ బాలయ్య, మాదిగ కులము, వయస్సు 38 సంవత్సరాలు, ఉద్యోగి, లింగాపురం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 01-09-2023న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01-08-2023 ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9393442442

మోసాల కట్టడికి 'దిశ సైబర్ కవచ్': ఎస్‌పి

'దిశ సైబర్ కవచ్' పరికరాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సైబర్ మోసాలను కట్టడి చేయడానికి 'దిశ సైబర్ కవచ్' సాఫ్ట్‌వేర్ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'దిశ సైబర్ కవచ్' మానిటర్‌ను ఎస్‌పి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం 'దిశ సైబర్ కవచ్' పని చేస్తున్న విధానాన్ని తెలుసుకొని, మొబైల్‌లోని యాప్‌లను, డాటాను స్కాన్ చేస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించారు. జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'దిశ సైబర్ కవచ్' సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌పి పిలుపునిచ్చారు. ఎవరైనా వచ్చి 'దిశ సైబర్ కవచ్' మెషిన్‌కు వారి ఫోన్‌ను అనుసంధానం చేసుకొని వైరస్‌ను, సైబర్ మాల్‌వేర్‌లను డిలీట్ చేసుకోవచ్చునన్నారు. అడిషనల్ ఎస్‌పి పి మహే ష్, ఏఆర్‌డిఎస్‌పి ఎండిహెచ్ ప్రేమ్‌కుమార్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్, పి బాలమురళీకృష్ణ, వెల్ఫేర్ ఆర్ఐ బి శ్రీకాంత్ నాయక్, అడ్మిన్ ఆర్ఐ ఎల్ మన్మథరావు, ఐటి కోర్ ఆర్ఎస్ఐ సిజె భరత్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి సీఎం కృషి: మోపిదేవి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి-రేపల్లె

బీసీ సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశేష కృషి చేశారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. ఆయన స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసిలకు సంబంధించిన పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ఇటీవల టీడీపీ నాయకులు యువగళం పాదయాత్రలో భాగంగా ఒంగోలులో ఏర్పాటు చేసిన బీసీ సామాజికవర్గాల బహిరంగ సభలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయటాన్ని ఖండించారు. నియోజకవర్గంలోని ఉప్పలపాలెంలో దారుణ హత్యకు గురైన చిన్నారి అమర్నాథ్‌గౌడ్ కుటుంబ సభ్యులతో ప్రభుత్వం సత్వరసాయం అందించినప్పటికీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించటం దుర్మార్గమని అన్నారు. బీసీలకు నేను క్షమాపణలు చెప్పాలని టీడీపీ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర చేసిన వ్యాఖ్యల పట్ల స్పందించారు. సభలో పింఛన్ తీసుకుంటున్న మహిళ చేత పింఛన్ రావటం లేదని చెప్పించటం పెయిడ్ ఆర్టిస్టుల ఫేక్ పనులు కాదా అని ప్రశ్నించారు. బీసీల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టి నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, గీత కార్మికులకు, నాయీ బ్రాహ్మణులకు వివిధ కులవృత్తుల వారికి చేదోడుగా ఉండే పలు పథకాలను అందజేసినట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు ముఖ్యమంత్రికి అండగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గడ్డం రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్ జి ప్రశాంత్ కుమార్, నాయకులు బొర్రా శ్రీనివాసరావు, బేతపూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జీడిమామిడి సాగుపై రైతులకు శిక్షణ

రైతు శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జెన్నెమ్మ

ప్రజాశక్తి-వేటపాలెం: ఎన్‌సిఎన్‌పి జీడిమామిడి పరిశోధన సంచాలయం పుత్తూరు, కర్ణాటక వారి ఆధ్వర్యంలో అఖిల భారత సమన్వయ జీడిమామిడి పరిశోధన పథకం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి పి జెన్నెమ్మ తెలిపారు. మంగళవారం వేటపాలెం మండల పరిషత్ ప్రాంగణంలోని ఐసిడిఎస్ సమావేశ హాలులో జీడిమామిడి, మామిడి సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ పల్లపోలు శ్రీనివాస రావు మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై మామిడి, జీడిమామిడి మొక్కలను అందిస్తే ఎంతో ఉపయోగకర రంగా ఉంటుందని ఉద్యాన శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జీడిమామిడి సాగులో వచ్చే పురుగులు, చీడ పీడల గురించి, వాటి నివారణ గురించి డాక్టర్ నరేంద్ర రెడ్డి రైతులకు వివరించారు. సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, ప్రాజెక్టు డైరెక్టర్ బివి రమణ, ఏపీ సీఎస్ఎఫ్ భారతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులు, విఏఏ, విహెచ్ఏ, ఏఈఈ, ఏపీసీఎన్ఎఫ్, ఎంఐపి స్టాఫ్ పాల్గొన్నారు.

గెలిపించండి.. అండగా ఉంటా: పాలేటి

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక రోటరీ క్లబ్ సమీపంలో ఉంటున్న పూరిమెట్ల వెంకటేశ్వర్లు నివాసం వద్ద మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు కార్యకర్తలతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో తనను శాసనసభ్యుడిగా గెలిపించాలని కోరారు. తాను శాసనసభ్యుడుగా పని చేసిన పది సంవత్సరాల కాలంలో గ్రామంలో అనేక అంతర్గత రోడ్లు, డ్రైన్ల నిర్మాణం జరిగిందని అన్నారు. పలువురు కార్యకర్తలు మాట్లాడు తూ పాలేటి శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో ఆయన వెంట నడిచి శాసనసభ్యుడుగా గెలిపించుకుందామని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో అందె శ్రీనివాసరావు, షేక్ షమీం, షేక్ నూరుల్లా, మాజీ ఎంపీటీసీ మల్లెం అంజమ్మ, మాజీ వార్డు మెంబర్ మాల ఎల్లమ్మ, మేడూరి నాగేంద్రమ్మ, పలువురు కార్యకర్తలు, నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-బాపట్ల

విశ్రాంత ఉద్యోగుల సంఘం బాపట్ల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం బాపట్ల ఎన్జీవో హోంలో జరిగింది. జిల్లా స్థాయిలో జరిగిన ఈ ఎన్నికల్లో నామినేషన్లు వేసిన 14 మంది ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బి లవకుమార్ తెలిపారు. అనంతరం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ చెక్కు అందజేత

చెక్కును అందజేస్తున్న మంత్రి నాగార్జున, దేవినేని

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని గోరిగపూడి పంచాయతీ పరిధిలోని దాసరి పాలెంలో మానసిక వికలాంగులైన ఇద్దరు పిల్లలకు మంత్రి నాగార్జున సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. దాసరి పాలెం గ్రామానికి చెందిన గొర్రుముచ్చు రమేష్ ఇద్దరు పిల్లలు మానసిక వికలాంగులు కాగా వీరు తల్లిదండ్రుల సంరక్షణలోనే ఉంటున్నారు. దీంతో కుటుంబ పోషణ భారం కావటంతో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున సందర్శించి రూ.50 వేల ఆర్థిక సాయంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.3 లక్షల రిలీఫ్ ఫండ్ చెక్కును అందజే శారు. ఈయన వెంట బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసిపి నాయకులు ఉన్నారు.

రైతులకు రాయితీపై విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట పైర్ల విత్తనాలను పంపిణీ చేస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపాలెం పంచాయతీలో సబ్సిడీతో విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది చీరాల మండలంలో సుమారు 34 క్వింటాళ్ల జీలుగా విత్తనాల పంపిణీను ఈ ఖరీఫ్ సీజన్‌లో అందించామని అన్నారు. ఈ కార్యక్రమం మే నుంచి ప్రారంభమై జూలై 31 వరకు కృషి యాప్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని అన్నారు. విత్తనాల పంపిణీ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో సుమతి, విఎఎ ధీరజ్, గ్రామ రైతులు పలువురు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-చీరాల

వైవి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మినీ జాబ్ మేళా జరిగింది. ఈ సందర్భంగా జాబ్ మేళాలో స్కిల్ క్రాఫ్ట్, అపెక్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్, ఫ్లిప్కార్ట్ కంపెనీలు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 103 మంది మినీ జాబ్ మేళాకు హాజరవగా 31 ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సుధాకర్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ పని చేస్తోందన్నారు. ముఖ్యంగా అనేక ప్రాంతాల్లో మినీ, మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తూ పట్టణ గ్రామీణ ప్రాంతాల యువతకు అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ ఎగ్జిక్యూటివ్ రమేష్‌బాబు, సిబ్బంది నాగ వెంకట్, హరిక, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి శ్రేణులు

చికిత్స పొందుతున్న వ్యక్తికి టిడిపి సాయం

ప్రజాశక్తి-నగరం

మండల పరిధిలోని పూడివాడ గ్రామ పంచాయతీ పడమటి పాలెం గ్రామానికి చెందిన లచ్చి సాంబయ్య ఇటీవల తాడిచెట్టు ఎక్కి జారి కిందపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనకు టిడిపి సాయం అందజేసింది. బాధితుడు లచ్చి సాంబయ్యకు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ చికిత్స నిమిత్తం రూ.20,000 పంపగా వాటితో పాటు పూడివాడ మాజీ ఎంపిటిసి సభ్యులు బాలకోటేశ్వరరావు ఇచ్చిన రూ.5,000 సాయాన్ని కలిపి సాంబయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. సాయమందించినవారిలో నగరం మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, టిడిపి నగరం మండల అధ్యక్షుడు చింతల వెంకట సుబ్బారావు, పూడివాడ మాజీ ఎంపిటిసి బాలకోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కాసాని శ్రీనివాసరావు, మోర్ల శ్రీనివాసరావు, యార్లగడ్డ కృష్ణారావు, మట్టా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

రేపల్లెలో ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-రేపల్లె: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం మస్టర్ పాయింట్ దగ్గర కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో 120 మున్సిపల్ పట్టణాల్లో, కార్పొరేషన్ నగరాల్లో 40 వేల మంది ఆప్కాస్‌లో, ఔట్ సోర్సింగ్‌లో మున్సిపల్ కార్మికులు ఉంటే ఆ కార్మికులను ఆప్కాస్ బోర్డులో చేర్చడం ద్వారా కార్మికులు పర్మినెంట్ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం, దగా చేసిందని అన్నారు. 60 సంవత్సరాలు నిండితే పనిలో నుంచి తొలగిస్తున్నారని, ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ఇవ్వటం లేదని అన్నారు. 2024 ఎన్నికల ముందే ప్రతి మున్సిపల్ కార్మికుడిని పర్మినెంట్ చేయాలని, లేకపోతే మున్సిపల్ కార్మికుల సత్తా చూపుతామని హెచ్చరించారు. దీనికోసం ఆగస్టు 7వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు, ఆగస్టు 17వ తేదీ చలో విజయవాడ నిర్వహిస్తామని అన్నారు. ఈ నిరసనలో రేపల్లె మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు అధ్యక్షుడు డి శివ, కార్మికులు జాని, వెంకటేశ్వర్రావు, రెబ్బాని, రాజ్యలక్ష్మి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహాశక్తి కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకులు

మహిళలకు అండగా టిడిపి మహాశక్తి

ప్రజాశక్తి-బాపట్ల

తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన మేనిఫెస్టోలో మహిళల కోసం ప్రకటించిన మహాశక్తి పథకం ద్వారా మహిళలకు అద్భుతమైన లబ్ధి చేకూరుతుందని తెలుగు మహిళా విభాగం పార్లమెంటరీ నాయకురాలు పల్లం సరోజిని అన్నారు. మంగళవారం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ సూచనల మేరకు బాపట్ల నియోజకవర్గ మహిళా నాయకుల ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ 11వ వార్డులో మహాశక్తి టీం మహిళలు ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పల్లం సరోజిని మాట్లాడారు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్‌చార్జ్ నూరగాని శేఖర్, మన్నెం వెంకటస్వామి, ఉప్పాల శ్రీను, మన్నెం చంద్రమౌళి, తెలుగు మహిళ నాయకులు చెన్నుపాటి హైమావతి, వేమవరపు సుజాత, ఝాన్సీరాణి, దగ్గుమల్లి రాణి, రజిని, పద్మ, రమాదేవి, నజ్మ, తాతా జయమ్మ, బడుగు గోపమ్మ, కర్రి యోగేశ్వరి, పద్మ, మహిళలు పాల్గొన్నారు.

ఐలవరంలో క్యాంపెయిన్

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామంలో మంగళవారం టిడిపి మహాశక్తి క్యాంపెయిన్ నిర్వహించారు. మినీ మహానాడులో ప్రకటించిన పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నట్లు వేమూరు నియోజకవర్గ మహిళా ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూనుగుంట్ల సాయిబాబా, మాచర్ల నాగరాజు, దోళా శివ కుమార్, వామనపల్లి కోటేశ్వరరావు, దీపాల శివ ప్రసాద్, రాయన ప్రసాద్, కసపర్తి సుందరరావు, అనగాని ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

కళాశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-బాపట్ల

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ బాపట్ల జిల్లా కార్యదర్శి ఆర్య తెలిపారు. బాపట్ల పట్టణంలో కళాశాలలో మరుగుదొడ్ల సౌకర్యం మెరుగుపరచాలని కోరుతూ ఆదివారం మున్సిపల్ కార్యాలయం మేనేజర్ పి లక్ష్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించాలని

మున్సిపల్ కార్మికుల ధర్నా

మార్కాపురంలో ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

మున్సిపాలిటీలో ఆప్కాస్ విధానంలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని ,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నగర పంచాయతీ కార్యాలయం సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు.,ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలని చనిపోయిన కార్మికులకు పిల్లలకు ఉద్యోగం ,ఇంజినీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ రూ.6 వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆగస్టు 15 తర్వాత మున్సిపల్ కార్మికులందరూ నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు తెలిపారు. ధర్నాలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జి. నాగయ్య, కార్యదర్శి వి.యేసు బాబు , ఇంజినీరింగ్ విభాగం కార్మిక సంఘం నాయకులు వై.మౌలాలి ,పి.మస్తాన్ రెడ్డి.కె.పుల్లయ్య,పి కష్ణంరాజు , డి.ప్రసాదు ,వెంకట్రావు సిఐటియు మండల కార్యదర్శి బి.నర్సింహులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు **చీమకుర్తి :** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు,పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోనరెడ్డి ఎన్నికలకు ముందు పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ నెరవేర్చారన్నారు సమానపనికి సమాన వేతనం ఇచ్చి కోవిడ్19 కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్టానాగయ్య, పట్టణ అధ్యక్షుడు అత్యాల యోహాన్, నాయకులు అల్లడి కోటేశ్వరరావు,పి. పద్మ,కె.గోవిందు, చెన్నమ్మ, నరసమ్మ, శివ, విజయ్ పాల్గొన్నారు. **పొదిలి :** మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో 2. 45 లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉంటే కేవలం పదివేల మందినే రెగ్యులర్ చేస్తామనటం మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులను ఆప్కాస్‌లో చేర్చడంతో ప్రతినెలా ఒక్కో కార్మికుడు రూ.7వేల మేర నష్టపోతున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించకుంటే కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగులు, డి.సుబ్బయ్య, కెవి.నరసింహం, బి.కోటేశ్వరావు, పి.నాగేంద్రం, బి.హజరత్తమ్మ పొల్గొన్నారు. **మార్కాపురం రూరల్ :** మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయాస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. అనంతరం ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం. రఫీ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం వారి చేత వెట్టి చాకిరి చేయించు కుంటుందన్నారు. ఆప్కాస్ పేరుతో కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తున్నట్లు తెలిపారు. ఆప్కాస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 27న కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే కార్మికులు నిరవధిక సమ్మె లోకి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి పి.రూబెన్, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు హరి, సుబ్బరాయుడు ఇమాంసా, జిపి.తిరుమలయ్య , అల్లూరయ్య, శ్రీను, కనకయ్య, చెన్నకేశవులు, గురునాథం, నాసరయ్య, జార్జి, శివ, నాగేంద్ర, చెన్నయ్య, నక్క శ్రీను, రషీద్ వెంకటయ్య పాల్గొన్నారు. **దర్శి :** పారిశుధ్య కార్మికులకు (క్లాప్ మిత్ర) బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపిడిఒ కె.కుసుమకుమారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు నెలకు రూ. 6 వేల వేతనం ఇస్తున్నట్లు తెలిపారు. అవి కూడా 11 నెలలు ఇవ్వకపోవడం వలన కార్మికులు ఆకలితో అలమటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకుడు ఇస్మాయిల్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెవి.పిచ్చయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు ఇస్మాయిల్, దానయ్య, గంగయ్య పాల్గొన్నారు.

ముగిసిన 'యువగళం'

(మొదటిపేజీ తరువాయి)

మార్కాపురం ఎమ్మెల్యేను చోటా నయీంగ్యాంగ్‌గానూ, సంతనూతలపాడు ఎమ్మెల్యేను కలెక్షన్‌బాబుగానూ, దర్శి ఎమ్మెల్యేను కలెక్షన్ గోపాల్‌గానూ అభివర్ణించారు. అద్దంకిలో పిల్ల సైకోలుగా అక్కడ నేతలకు పేరుపెట్టి సంపదను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇవి జనంలో తీవ్ర చర్చకు తావిచ్చాయి. కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను ప్రకాశంలో కలుపుతామని, మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వెలుగొండ ప్రాజెక్టు, గుండ్లకమ్మ, ప్రాజెక్టు, పోలిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం, పాలేటిపై ఉన్న ప్రాజెక్టులు, సాగునీటి వనరులు తాగునీటి సమస్యలపై హామీలు ఇచ్చారు. పొగాకు, సుబాబుల్, జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్నారు. పాదయాత్రలో ఆయా గ్రామాల్లో వివిధ సామాజికవర్గాల సమస్యలను తెలుసుకున్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, దళితులు, ముస్లిములు, వృత్తిదారులు. పాలరైతులు, పొగాకు రైతులు, వ్యాపారులు, గ్రానైట్ రంగం, వైద్యం రంగం ఇలా అనేక రంగాలతో భేటీలు నిర్వహించారు. బీసీలతో ప్రత్యేక సభ నిర్వహించారు. టిడిపి చరిత్రలోనే ఈ కార్యక్రమం ఓ మైలురాయిగా ఉందని నేతలు చెబుతున్నారు. ఆనాడు ఎన్‌టిఆర్ కాలంలో సభలకు వచ్చినంత జనం మళ్లీ ఇప్పుడు వచ్చారని అంచనా వేసుకుంటున్నారు. చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలోనూ ఇలాంటి యాత్రలు జిల్లాలో జరగలేదు. ఆయన తనయుడు లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన యాత్ర జిల్లాలో ఆ పార్టీ శ్రేణులను కదిలించింది. కందుకూరు నియోజకవర్గంలో మొదలైన యాత్ర కొండపి, కనిగిరి, మార్కాపురం, సంతనూతలపాడు, ఒంగోలు, అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లో సాగింది. జిల్లాలో అద్దంకి నియోజకవర్గంలో జరిగిన సభ హైలైట్‌గా నిలిచింది. ఈ సభకు కనీవినీఎరుగని రీతిలో జనం వచ్చారు. ఇసుకేస్తే రాలనంత జనం వచ్చారనే చర్చ సాగింది. అద్దంకి చరిత్రలోనే ఇంత భారీ జనంలో జరిగిన సభ ఇదేనని స్థానికులు కూడా చెబుతున్నారు. ఇన్‌ఛార్జి లేకపోయినా దర్శి నియోజకవర్గం, ముండ్లమూరు మండలంలోనూ యాత్ర విజయవంతమైంది. పొదిలిలో ఇన్‌ఛార్జి కందుల ప్రమాదంలో గాయపడినందున వీల్‌ఛైర్‌తోనే పాదయాత్రలో పాల్గొన్నారు. మంగళవారం లోకేష్ జిల్లాలోని కెల్లంపల్లి నుంచి పాదయాత్ర ప్రారంభించి వినుకొండ నియోజకవర్గంలోకి వెళ్లారు. సరిహద్దుల్లో లోకేష్‌కు జిల్లా నేతలు వీడ్కోలు పలికారు. అందరినీ లోకేష్ అభినందించారు. యాత్ర విజయవంతం చేశారని కొనియాడారు. వీడ్కోలు పలికిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, డిసి జనార్ధన్‌రెడ్డి, పార్టీ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎంపీ శ్రీరాంమాల్యాద్రి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డి, నారపుశెట్టి పాపారావు, కొండపి, దర్శి నియోజకవర్గాల పాదయాత్ర కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య, కందుకూరు ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఇన్‌చార్జి ఎంఎం కొండయ్య, వైపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, ఇంటూరి రాజేష్, ముండ్లమూరు మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రావు ఉన్నారు.

శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి

కమిషనర్‌కు ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ వినతి

కమిషనర్‌కు నాయకుల వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరంలోనిశ్మశాన వాటికలను అభివృద్ధి చేసి, మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ ప్రతినిధి బృందం కమిషనర్ ఎం.వెంకటేశ్వం రావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన గ్యాస్ క్రిమటోరియాన్ని వెంటనే ప్రారంభిం చాలన్నారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన క్రిమటోరియాన్ని గతంలో ప్రారంభించినట్లు తెలిపారు. అయినప్పటికీ నేటికీ వినియోగంలోకి తీసుకు రాలేదని వివరించారు. శ్మశాన వాటికలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, సేవలకు చెల్లించాల్సిన ఫీజులు తెలియజేస్తూ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. నగర జనాభా పెరిగినా శ్మశాన వాటికలు మాత్రం అధ్వానంగా ఉన్నాయని చెప్పారు. కొన్ని శ్మశాన వాటికల్లో మౌళిక వసతులు లేవని వవరించారు. నాయకులు చెప్పిన సమస్యల పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించారు. శ్మాశాన వాటికలను అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘ సభ్యులు జి.రమేష్, బత్తుల ముసలారెడ్డి, అబ్బూరి లక్ష్మీనారాయణ ఉన్నారు.

తహాశీల్దారు విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

శింగరాయకొండ : తహాశీల్దారు విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.శ్రీరామ్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. మండల పరిధిలోని చిన్నకనుమళ్ల గ్రామంలో స్థల వివాదంలో మన్నెం కోటేష్, కోమటిరెడ్డి కోటేశ్వరి, ఎ.స్వాతికి మండల మెజిస్ట్రేట్ నోటీసులు ఇచ్చి పిలిపించారు. కోర్టు నిర్వహిస్తున్న సమయంలో కోమటిరెడ్డి కోటేశ్వరి, ఎ.స్వాతి అనే వారు ఓ వర్గానికి సపోర్ట్ చేస్తున్నామంటూ మెజిస్ట్రేట్, తహాశీల్దార్ కార్యాలయంలోని కుర్చీని తన్నారు. భయభ్రాంతులకు గురి చేశారు. దీంతో తన విధులకు ఆటంకం కలిగించినట్లు మండల మేజిస్ట్రేట్ సిహెచ్.ఉష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



తల్లిపాలు అమృతంతో సమానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని సిడిపిఒ పద్మావతి తెలిపారు. ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సంధర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు పద్మజ, హైమావతి, సుబ్బమ్మ, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీరు విడుదల

ప్రజాశక్తి-దర్శి

ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం సాగర్ నీరును విడుదల చేసిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌ఎస్‌పి డిఇ అక్బర్‌బాషా తెలిపారు. సాగర్ నుంచి రావాల్సిన నీటిని ఆర్‌సిఆర్‌లో నిలుపుదల చేశారన్నారు. బుగ్గవాగు నుంచి 2027 క్యుసెక్యులు నీరు, 85/3 వద్ద 500 క్యుసెకులు నీరు, కురిచేడు వద్ద 1600 క్యుసెకులు నీరు, దర్శిలోని కురిచేడు రోడ్‌లో ఒబిసికి 700 క్యుసెకులు నీరు విడుదల అవుతున్నట్లు తెలిపారు.

ఎర్రబాలెం సర్పంచికి డాక్టరేట్

ప్రజాశక్తి-కంభం రూరల్

మండల పరిధిలోని ఎర్రబాలెం సర్పంచి మడ్డు శ్రీనివాస్ కు డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ అందజేస్తున్నట్లు ఆచార్య నాగార్జున యూని వర్సిటీ కోఆర్డినేటర్ కె. కిరణ్‌మై తెలిపారు.స్పిరిట్యువల్ ఇంటలిజెన్స్ అండ్ సైకలాజికల్ వెల్ బీయింగ్ ఆఫ్ సెకండరీ స్కూల్ టీచర్స్ అనే అంశంపై శ్రీనివాస్ థీసిస్ సమర్పించారు. అందుకు గానూ డాక్టరేట్ ప్రదానం చేశారు. తనకు గైడ్‌గా సహాయ సహకారాలు అందించిన టి.స్వరూప రాణికి ఈ సందర్భంగా శ్రీనివాస్ కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

టిడిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి-పొదిలి

రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు తెలిపారు. స్థానిక కార్యాలయంలో టిడిపి మండల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకత, నిరంకుశంగా పరిపాలన సాగిస్తున్న వైసిపిని సాగనంపేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల నాయకులు కాటూరి వెంకటనారాయణ బాబు, గునుపూడి భాస్కర్, ఫుడ్ కమీషన్ మాజీ సభ్యురాలు స్వర్ణ గీత, మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, శామంతపూడి నాగేశ్వరరావు, ఆవులూరి యలమంద, కాటూరి శ్రీను, సయ్యద్ ఇమాం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పశుపోషకులకు అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పశుపోషకులు రుణాలు పొందవచ్చునని పశుసంవర్ధక శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ కె. బేబీ రాణి, ఆచార్య ఎన్‌జి రంగా సర్వీస్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు చుంచు శేషయ్య తెలిపారు. మండల పరిధిలోని ఎం. నిడమలూరులో ఆచార్య ఎన్‌జి రంగా సర్వీస్ ఫౌండేషన్, జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుపోషకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో అమలవుతున్న పథకాల గురించి పశుపోషకులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె. సుధీర్ బాబు ఎం. నిడమలూరు పశువైద్యాధికారి డాక్టర్ వై.ధనలక్ష్మి, ఒంగోలు డిడి డాక్టర్ రమేష్ బాబు, పశు వ్యాధి నిర్ధారణ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, కొణిజేడు వైద్యుడు డాక్టర్ కె.అనిల్, ఎన్‌జి రంగా సర్వీస్ ఫౌండేషన్ డాక్టర్ చంద్రశేఖర్, నాగేశ్వరరావు, మండవ శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, పశువైద్య సిబ్బంది, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

గడప గడపకూలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కె.నాగార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గోగులదిన్నె గ్రామంలో గడప˘గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు .ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, ఎంపిపి పోరెడ్డి అరుణ, గ్రామ సర్పంచి పెద్ద శ్రీను , వివిధ శాఖల అధికారులు, వాలంటీర్లు, సచి వాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

ప్రజాశక్తి-పొదిలి

ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

గత పదిరోజులుగా సాగర్ నీరు సరఫరా కాలేదు. దీంతో ఆగ్రహించిన పొదిలి పట్టణంలోని బెస్తపాలెం వాసులు మంగళవారం రోడ్డెక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగడానికి సాగర్ నీరు, వాడుక నీటి కోసం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం లేదని తెలిపారు. దీంతో పనులు మానుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు రోడ్డుపై బైటాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మహిళలను అడ్డుకునే ప్రయత్నించారు. దీంతో మహిళలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం నగర పంచాయతీ అధికారులు అక్కడకు చేరుకుని దర్శిలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నీరు లేదని, మరో రెండు రోజుల్లో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వాడుక కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన కారులు శాంతించి ధర్నాను విరమించారు.

ఎమ్మెల్యే 'అన్నా' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- కొమరోలు

కేక్ కట్ చేస్తున్న నాయకులు

మండల పరిధి లోని రాజుపాలెం పంచాయతీలో వైసిపి నాయకుడు లకు మారపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు జన్మదిన వేడుకలు సోమవారం ఘటనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో లకు మారపు జనార్ధన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ్‌పిటిసి ఆధ్వర్యంలో....

కొమరోలు జడ్‌పిటిసి సారే వెంకట నాయుడు ఆధ్వర్యంలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు జన్మదిన వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వైసిపి కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో జడ్‌పిటిసి సారె వెంకట నాయుడు ఆధ్వరచ్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి-కురిచేడు

నిరసన తెలుపుతున్న నాయకులు, కార్మికులు

సిఐటియు నాయకులపై కురిచేడు ఎంపిడిఒ వసంతరావు నాయక్ చేసిన అనుచిత, బాధ్యతా రాహిత్య వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు సిఐటియు మండల గౌరవాధ్యక్షుడు సందు వెంకటేశ్వర రావు తెలిపారు. ఎంపిడిఒ వ్యాఖ్యలను ఖండిస్తూ మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళ వారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలోని ఎన్‌ఎస్‌పి అగ్రహారం గ్రామానికి చెందిన స్వచ్ఛ భారత్ కార్మికులను ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. ఇదేమని ప్రశ్నించిన సిఐటియు నాయకులను కార్మికుల తొలగింపుతో మీకేమి సంబంధం లేదని, తమ కార్యాల యానికి రావదద్దని, కలెక్టర్‌తో చెప్పుకొండి అంటూ దురుసుగా మాట్లా డటం తగదన్నారు. కార్మికులకు మీరే వేతనాలు ఇవ్వండి అంటూ వ్యంగ్యంగా మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సుబ్బారావు, యలమంద, సాల్మన్, గండి శ్రీను, ఎల్.జార్జీ, మేరీ, నాగేశ్వరరావు, ఝాన్సీ, థామస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-కనిగిరి

బుడ్డాయిపల్లి, జమ్మలమడక రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన కనిగిరి జడ్‌పిటిసి కస్తూరిరెడ్డికి జమ్మలమడక సర్పంచి పాశం కొండయ్య ధన్యవాదాలు తెలిపారు. అనేక సంవత్సరాలుగా సరైన రహదారి లేక బుడ్డాయిపల్లి, జమ్మలమడక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో జడ్‌పిటిసి చొరవతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు సర్పంచి తెలిపారు. రహదారి నిర్మాణ పనులకు జడ్‌పిటిసి కస్తూరిరెడ్డి, సర్పంచితో కలిసి మంగళవారం పరిశీలించారు. జడ్‌పిటిసికి జమ్మలమడక రైతు అధ్యక్షులు కోటియాదవ్, ముల్లంగి శ్రీహరి తదితరులు అభినందనలు తెలిపారు.

లోకేష్ ఆరోపణలు ఆధారం లేనివి

- దమ్ముంటే నాపై పోటీ చేసి గెలవాలి

- ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సవాల్

ప్రజాశక్తి-దర్శి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ముండ్లమూరులో తనపై అసత్య ఆరోపణలు చేశారని, అవన్నీ నిరాధారమైనవని, దమ్ముంటే చర్చకు సిద్ధంగా దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సవాల్ విసిరారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళ˘వారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే వేణుగోపాల్ మాట్లాడారు. లోకేష్ అజ్ఞానాన్ని చూచి చంద్రబాబు నిత్యం ఏడుస్తున్నారని తెలిపారు. లోకేష్ అర్హత ఏమిటని చంద్రబాబు కొడుకుగా తప్ప మరేమి ఏమి లేదని విమర్శించారు. తాను కోట్ల ఆస్తులు సంపాదించానని ఆరోపిస్తున్నారని, తన కంపెనీలలో ఉద్యోగులకు నెలకు రూ. 10 కోట్లు జీతం ఇస్తున్నట్లు తెలిపారు. వేల కోట్లతో వ్యాపారం చేస్తున్నానని రూ. 100 కోట్లు ట్యాక్స్ కడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 151 సీట్లు గెలుచుకుని పరిపాలనలో తండ్రిని మించిన తనయుడిగా ప్రజాదరణ పొందుతున్నారన్నారు. హైదరాబాదులో రూ.7 కోట్లు విలువైన విల్లా ఉందని బెంగుళూరులో రూ.30 కోట్ల విలువైన విల్లాలో తాను ఉంటున్నట్లు తెలిపారు. దర్శిలో తనపై పోటీ చేసి దమ్ము లోకేష్‌కు ఉందా అని ఆయన ప్రశ్నించారు. దర్శిలో ఇన్‌ఛార్జిని పెట్టుకునే పరిస్థితి లేదన్నారు. దమ్ముంటే దర్శి ఇన్‌ఛార్జిగా ఉండి తనపై గెలవాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి సవాల్ విసిరారు.

రేషన్ సరుకులకు ఇక్కట్లు

పెద్దదోర్నాల : రేషన్ సరుకులు లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎండియు వాహనాలను ప్రవేశ పెట్టింది. ఎన్‌డియు వాహనాలు మంగళవారం రాలేదు. దీంతో లబ్ధిదారులు దుకాణాల వద్దకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తాము పగలు పనికి వెళ్లినా సాయంత్రం ఎండియు వాహనాలు తమ ఇళ్ల వద్దకు వచ్చి సరుకులు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పుడు వాహనాలు రాకపోవడంతో కుటుంబంలో ఒకరు పని మానుకొని రేషన్ షాపుల దగ్గర పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై తహశీల్దారు వేణుగోపాల్‌ను వివరణ కోరగా ఎండియు ఆపరేటర్లు విధుల నుంచి తప్పుకుంటూ రాజీనామా లేఖలను అందజేసినట్లు తెలిపారు. ఆ లేఖలను తాము ఉన్నతాధికారులకు పంపామన్నారు. అధికారులు వాటిని ఆమోదించిన వెంటనే కొత్త వారిని నియమించి ఎండియు వాహనాల ద్వారా లబ్ధిదారులకు ఇంటి వద్దనే రేషన్ సరు కులు అందజేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పాఠశాలలో తనిఖీ

శింగరాయకొండ : శింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ పంచాయతీలోని బాలిరెడ్డినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ బి.శివన్నారాయణ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఎవన్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎఫ్ఎవన్ పరీక్షలు విద్యార్థుల సామార్యర్థ కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 ఆవుల శ్రీనివాసరావు, సిఆర్‌పి కూతల వంశీ, ఉపాధ్యాయులు ఎస్.మోహన్‌రావు, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో జాతీయ హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు మృతి

జాతీయ క్రీడాకారుడు హర్షవర్ధన్ రెడ్డి(ఫైల్)

అనారోగ్యంతో మరణించిన హర్షవర్ధన్‌రెడ్డి

- పేదరికం జయించి, క్రీడల్లో సత్తా చాటిన హర్షవర్ధన్
- 9సార్లు జాతీయస్థాయిలో తన సత్తా చాటిన క్రీడాకారుడు
- అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ పోటీల్లో దేశానికి గోల్డ్ మెడల్ సాధించాలన్న తపన
- తన గోల్ తీరక ముందే మృత్యుఒడికి చేరిన యువకుడు..

ప్రజాశక్తి - పంగులూరు

పేదరికం అతని ఆట ముందు ఓడిపోయింది. కన్న తల్లి కన్న కలలు తీర్చాలన్న అతని వాంఛ, జాతీయస్థాయిలో విజయాల బాట పట్టించింది. భారత్‌కు బంగారు పతకం తీసుకురావాలన్న విశ్వాసం అతన్ని అంతర్జాతీయ క్రీడాకారుడిగా ఎంపిక అయ్యేటట్లు చేసింది. అయితే అనారోగ్యం అంతలోనే అతని ఆట కట్టించింది. మృత్యువు అతను కన్న కలలను ఆవిరిచేసింది. భారత్‌కు బంగారు పథకం తేవాలన్న అతని కోరిక తీరకుండానే మృత్యువు అతనిని కబళించింది.

గ్రామీణ ప్రాంతంలో పుట్టి, జాతీయ క్రీడాకారుడిగా ఎదిగి, అంతర్జాతీయ క్రీడాకారుడుగా మారే తరుణంలో అతని మరణం ఆ గ్రామాన్ని కృంగతీసింది. ఎదుగుతున్న బిడ్డ కళ్ళముందే విగత జీవుడుగా పడి ఉండటం ఆ తల్లిని తల్లడిల్లేలా చేసింది. నిత్యం ఆడుతూ, తమను అలరించే స్నేహితుడు ప్రాణాలు కోల్పోవడం తోటి క్రీడాకారులకు స్నేహితులకు ఆశనిపాతం అయ్యింది. విష్ణువర్ధన్ రెడ్డి మరణించాడన్న విషయం ఆ గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

మండలంలోని కోటపాడు గ్రామానికి చెందిన ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి(23) అనారోగ్యంతో సోమవారం రాత్రి మరణించాడు. స్వగ్రామమైన కోటపాడులో మంగళవారం అంత్యక్రియలు జరిగాయి. డిగ్రీ చదువుతున్న హర్షవర్ధన్‌రెడ్డి 15రోజులు క్రితం 5వ సెం పరీక్ష రాసి ఇంటికి వచ్చాడు. ఇంటికి వచ్చిన అతను స్నేహితులుతో సంతోషంగానే గడిపాడు. మూడు రోజుల క్రితం నుండి హర్షవర్ధన్‌రెడ్డి దేహంలో వణుకు వచ్చింది. కాళ్లు చేతులు వణుకుతున్నాయి. స్థానిక ఆర్ఎంపి సహకారంతో మేదరమెట్లోని వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడా వణుకు తగ్గలేదు. అతనిని వెంటనే ఒంగోలులోని ఒక వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించాడు. రక్త పరీక్షలో అతని వ్యాధి నిర్ధారణ కాలేదని వైద్యులు తెలిపారు. మూడు నెలల క్రితం గ్రామంలో కుక్కకాటుకు గురయ్యాడు. ఇంజక్షన్ చేయించుకున్న తరువాత కళాశాలకు వెళ్లిపోయాడు. తదుపరి కుక్కకాటుకు సంబంధించి ఎలాంటి చికిత్స అతను చేయించుకోలేదు. దీనితో రాబిన్ వైరస్ వల్ల మరణించి ఉంటాడని వైద్యులు భావిస్తున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన విష్ణువర్ధన్‌రెడ్డికి చిన్నప్పటినుంచి క్రీడలు అంటే మహా ఇష్టం. ఐదు సంవత్సరాల క్రితం అతని తండ్రి శ్రీనివాసరెడ్డి మరణించాడు. తల్లి శ్రీదేవి కూలి పనులు చేసుకుంటూ కుమారుని చదివిస్తుంది. గ్రామంలో సెంటు భూమి గానీ, సొంత ఇల్లు గాని లేని విష్ణువర్ధన్‌రెడ్డి, పేదరికంలోనే చదువుకుంటూ, క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకొని హ్యాండ్ బాల్ క్రీడలో రాణిస్తున్నారు. 9వ తరగతి నుండి క్రీడలు పట్ల ఆసక్తి చూపేవాడు. ఇంటర్మీడియట్ చదివేటప్పుడే కర్నూల్‌లోని ఉస్మానియా కళాశాలలో చేరి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సహకారంతో మంచి శిక్షణ పొందాడు. క్రీడల్లో ఎన్నో పతకాలు సాధించాడు. 2023-24లో తమిళనాడు రాష్ట్రంలోని శేలంలో సౌత్ జోన్ జూనియర్ నేషనల్, 2022మార్చిలో విజయవాడలో జూనియర్ నేషనల్‌లో పాల్గొని మంచి ప్రతిభ కనపరిచి గోల్డ్ మెడల్ సాధించాడు. 2021-22లో మధ్యప్రదేశ్లో సీనియర్ నేషనల్ గేమ్, 2023-24 రాయలసీమ యూనివర్సిటీ గేమ్స్‌లో మొదటి స్థానం. 2021-22లో ఢిల్లీలో జూనియర్ నేషనల్ హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ పోటీల్లో ఆడి ప్రతిభ కనబరిచాడు. ఇప్పటికి రెండుసార్లు ఆంధ్ర జట్టుకు కెప్టెన్‌గా ప్రాతినిధ్యం వహించాడు. హ్యాండ్ బాల్ టీమ్‌లో ఉండే 16మంది క్రీడాకారుల్లో నాలుగవ వాడిగా మంచి గుర్తింపు పొందాడు. ప్రస్తుతం అంతర్జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికై ఆంధ్ర తరుపున విష్ణువర్ధన్‌రెడ్డి శిక్షణకు ఎంపికైనట్లు తోటి క్రీడాకారులు తెలిపారు. జాతీయ క్రీడాకారుడిగా మంచి గుర్తింపు పొందిన హర్షవర్ధన్‌రెడ్డి అంతర్జాతీయ క్రీడాకారుడిగా రాణించాలన్న కలలు తీరకముందే మరణించడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

నిలిచిన పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

సర్వర్ల మొరాయింపుతో మండలంలో పింఛన్లు పంపిణీ అర్ధాంతరంగా ఆగిపోయింది. ఆగస్టు ఒకటిన పింఛన్ల పంపిణీకి వాలంటీర్లు సిద్ధమయ్యారు. ఉదయాన్నే పింఛన్లు పంపిణీ మొదలుపెట్టారు. ఉదయం ఆరున్నర గంటల వరకు సక్రమంగా పనిచేసిన సర్వర్‌లు ఆ తర్వాత పనిచేయలేదు. దీంతో ఎందుకని పింఛన్లు ఇవ్వలేదని వృద్దులు సచివాలయాల చుట్టూ తిరిగారు. నెలవారి వచ్చే పింఛన్లతోనే చాలామంది వృద్ధులు, వికలాంగులు జీవించటం వలన మంగళవారం పింఛన్లు అందకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. ఉదయం 6:30కు సగానికిపైగా పింఛన్లు పంపిణీ చేశామని, ఆ తర్వాత సర్వర్లు ఆగిపోవడంతో పంపిణీ చేయలేకపోయామని వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లు ప్రజాశక్తికి తెలిపారు. పింఛన్దారులకు రావాల్సిన డబ్బులు మొత్తం సోమవారం రాత్రికే వాలంటీర్ల దగ్గరకు చేరాయని, డబ్బు వలన ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. సర్వర్‌లు పనిచేస్తే పంపిణీ చేస్తామని తెలిపారు.

మిషన్ ఇంద్రధనస్సు విజయానికి కృషి

డాక్టర్ కె బాల రాజేశ్వరి

ప్రజాశక్తి - పంగులూరు

ఈ నెల 7నుండి 12 వరకు మండలంలో జరిగే మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు పంగులూరు ప్రాథమిక వైద్యశాల డాక్టర్ కొండూరు బాలరాజేశ్వరి తెలిపారు. పీహెచ్సీలో వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ మల్లికార్జునరావు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఆమె సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు టీకాలు వేసే కార్యక్రమమే మిషన్ ఇంద్రధనస్సు అని చెప్పారు. ఇప్పటి వరకు టీకాలు వేయించుకోలేని పిల్లలు, గర్భిణీ స్త్రీలు టీకాలు వేయించుకోవాలని చెప్పారు. సచివాలయాల్లో కేటాయించిన టీకా సెంటర్లలో టీకాలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మదార్ షా పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

నేడు ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు. ఎంపీటీసీలు, సర్పంచులు ఆయా గ్రామాల్లోని ప్రధాన సమస్యలను సమావేశ దృష్టికి తీసుకురావాలన్నారు. అయితే సమావేశంలో గ్రామాల్లో ప్రధానంగా ఉన్న తాగునీటి సమస్య ఇతర సమస్యలు ఏమేరకు చర్చకు వస్తాయో వేచి చూడాల్సి ఉంది. అధికారులు సమస్యలు పరిష్కరిస్తారో, సమావేశంతో సరిపెట్టుకుంటారో చూడాలి.

బిసిల సమస్యలపై అలుపెరగని పోరాటం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు పర్చూరు నియోజకవర్గం బిసి అధ్యక్షులు గంజి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో బిసీలు, ప్రజా సమస్యలు అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. అంకమ్మ కాలనీలో నివాసముంటున్న గుంజి అంకమ్మ గత మూడు సంవత్సరము నుండి ఆరోగ్య పరిస్థితి బాగో లేక చికిత్స పొందుతున్నాడని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అధికారులతో మాట్లాడి పింఛన్ మంజూరుకు కృషి చేశామన్నారు. బిసిలకోసం పనిచేస్తున్నామని చెప్పుకునేవారేతప్ప ఎవ్వరూ సమస్యలు పరిష్కరించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు బ్యాంకుగా కాకుండా బిసిలకోసం పనిచేసేవారికే తమ మద్దతు ఉంటుందన్నారు.

ఇంకొల్లులో శాంతి ర్యాలి నిర్వహిస్తున్న పాస్టర్లు

మణిపూర్ అల్లర్లను ఖండించాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

మణిపూర్‌లో జరిగిన అల్లర్లను మానవులంతా ముక్త కంఠంతో ఖండించాలని మండల పాస్టర్స్ పిలుపు నిచ్చారు. పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంకొల్లులో నిరసన ప్రదర్శన, మానవ హారం నిర్వహించారు. దోషులను కఠినంగా శిక్షించాలని పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వై ఏసుబాబు డిమాండ్ చేశారు. క్రైస్తవులను లక్ష్యంగా పెట్టుకొని వారిపై మానసికంగా, భౌతికంగా దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రదర్శన అనంతరం తహాశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ప్రదర్శనలో పాస్టర్స్ అసోసియేషన్ మండల కార్యదర్శి జి రామారావు, కోశాధికారి కె ఆశీర్వాదం, స్టాలిన్, రామారావు, మోషే, సంఘ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికుల ధర్నా

మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి అద్దంకి

మున్సిపల్ ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల జీతాలకు, ఉద్యోగాలకు ఎసరుపెట్టే ఏపీ ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి తిరుపతిరెడ్డి కోరారు. పురపాలక సంఘం కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అద్దంకి పురపాలక సంఘ కార్మికులకు 3నెలల నుండి జీతాలు ఇవ్వలేదన్నారు. వెంటనే కార్మికుల జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్ర సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. సిఎం అయ్యాక సమస్యలను గాలికొదిలేశారని అన్నారు. గత సంవత్సరం జూలై 11 నుండి 15 వరకు జరిగిన సమ్మె సందర్భంగా ఇంజనీరింగ్ విభాగంలోని కార్మికులకు జిఒ నంబర్ 30ని సవరించి గతంలో నష్టపోయిన వాటర్ సప్లై డ్రైవర్లు టౌన్ ప్లానింగ్ చైన్ దళం తదితర కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 15వేల మంది ఇంజనీరింగ్ కార్మికుల కుటుంబ సభ్యులకు కూడా అమ్మఒడి, చేయూత, వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు అమలు చేస్తామన్నారని అన్నారు. కార్మికులకు అవసరమైన పనిముట్లు, రక్షణ పరికరాలు, భద్రతా సౌకర్యాలు సకాలంలో అందిస్తామని ఇచ్చిన హామీ నేటికీ ఆచరణ రూపం దాల్చలేదన్నారు. హామీల సాధన కోసం కార్మికులు ఉమ్మడి ఉద్యమానికి సిద్ధం కావాలని అన్నారు. సమస్యల సాధన కోసం అవసరమైతే అసెంబ్లీ ముట్టడికి కార్మికులు సిద్ధం కావాలని తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పి ఆదాం, కార్మిక సోదరులు పాల్గొన్నారు.

ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

కార్పొరేట్ వైద్యం ప్రజలకు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో స్థానిక జడ్పీ హైస్కూల్ నందు ఏలూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో రమేష్ హాస్పిటల్ సౌజన్యంతో ఈ నెల 6న ఆదివారం ఉదయం 10 నుండి సాయంత్రం 4గంటల వరకు ఉచిత మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 15ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి ఆపరేషన్లు, మోకాళ్ళ ఆపరేషన్లు, క్యాన్సర్, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. వైద్యశిభిరంలో కార్డియాలజీ డాక్టర్లు సందీప్, ఆర్థో డాక్టర్ జి జగదీష్, పల్మోనాలజీ డాక్టర్ బాలభాస్కరరావు, యూరాలజీ కాక్టర్ శరబిత్, గ్యాస్ట్రో డాక్టర్ లోకేష్, గైనిక్ డాక్టర్ ఖైరున్నీసా, పీడియాట్రిక్ డాక్టర్ లక్ష్మి, ఇన్ఫెక్షియస్ డిసీజ్ డాక్టర్ నీరన్‌లతో పాటు వైద్య సిబ్బంది సేవలందిస్తారని తెలిపారు. ముందుగా పేరు నమోదు చేసుకోవడానికి 7036666706 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

పోలీసుల తీరు అప్రజాస్వామికం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిగించడానికి నిధులు విడుదల చేయాలని కోరుతూ రైతులు చేపట్టిన యాత్రను అడ్డుకొని, రైతులను అరెస్టు చేసి నిర్బంధించడం దారుణమని టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో సీఎం జగన్‌రెడ్డిని కలవడానికి శాంతియుతంగా యాత్ర చేస్తున్న రైతుల పట్ల పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. గృహనిర్బంధాలు, అరెస్టులతో రైతు ఉద్యమాలను ఆపలేరన్నారు. టిడిపి ప్రభుత్వంలో గుంటూరు చానల్ పొడిగింపుకు రూ.275కోట్లు మంజూరు చేస్తే వైసిపి దానిని రద్దు చేసి ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందన్నారు. ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు కొల్లా శివరాంప్రసాద్ (బుల్లిబాబు), దొరబాబు, కన్నెగంటి సాంబయ్య, సుబ్బారాయుడు, సుబ్బారావు, శివరాంప్రసాద్, నాగేశ్వరరావు, ప్రసాద్, వీరయ్య, అనూష, రాఘవయ్య, ముప్పా ప్రసాద్‌లతోపాటు రైతులందరిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సిఎం వైఎస్ జగన్‌తో భవనం శ్రీనివాసరెడ్డి

ఎస్ఎన్‌పాడు పరిశీలకులుగా భవనం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ప్రకాశంజిల్లా సంతనూతలపాడు పరిశీలకులుగా ఇంకొల్లు సీనియర్ నాయకులు భవనం శ్రీనివాసరెడ్డి నియమితులు అయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుండి పేరు ఖరారు చేసినట్లు సమాచారం. ఈనెల 3న ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో జెడ్పిటిసి, ఎంపిపిగా పనిచేశారు. ఆయన సతీమణి శ్రీలక్ష్మి ప్రస్తుతం ఇంకొల్లు జడ్పీటీసీగా ఉన్నారు. పార్టీలో తన సేవలను గుర్తించి తనకు ఈ బాధ్యతలు అప్పగించారని భవనం శ్రీనివాసరెడ్డి అన్నారు.

కార్మికులను ఈడ్చేసి..నేతలను అరెస్టు చేసి..

- ఉద్రిక్తంగా కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి
- మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం
- ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకుల హెచ్చరిక

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సమస్యల పరిష్కారం కోసం ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన మున్సిపల్ కార్మికులపై పోలీసులు జులుం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న కార్మికులను ఈడ్చుకెళ్లారు. ముగ్గురు నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు, పోలీసులకు మధ్య పెనుగులాట జరిగింది. పోలీసులు కార్మికుల పట్ల, యూనియన్ నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. పరుస పదజాలంతో దూషించారు. బూటుకాళ్లతో కార్మికులను తొక్కుకుంటూ అక్కడ నుంచి బలవంతంగా నెట్టేశారు. యూనియన్ నాయకులను వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు కార్పొరేషన్ కార్యాలయం ముట్టడించారు. విధులు బహిష్కరించి ఉదయం ఆరుగంటల నుంచి 11 గంటల వరకు కార్పొరేషన్ కార్యాలయం గేటు వద్ద బైటాయించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నగర వర్కింగ్ సెక్రటరీ శ్రీరామ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడారు. కార్మికుల ఆందోళనకు ఆటో యూనియన్ నాయకులు తంబి శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, సిఐటియు నగర ఉపాధ్యక్షులు జి రమేష్, జిల్లా నాయకులు జి శ్రీనివాసులు, పి కల్పన మద్దతు తెలిపి, కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కె గోపి, యు రత్నకుమారి, నాయకులు టి విజయ, కె బాలకృష్ణ, కాకుమాని వెంకటేశ్వర్లు, రంపతోటి శ్రీనివాసరావు, జ్యోతుల శ్రీనివాసరావు, సిహెచ్ సింహాద్రి, రమాదేవి, పద్మ, హిమాంజలి, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు

యూనియన్ నాయకుల అరెస్టు..

కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు సమస్యల పరిష్కారానికి లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని ఆందోళన వద్దకు వచ్చిన కమిషనర్‌ను పట్టుబట్టారు. దీంతో తమ సిబ్బంది రాసి ఇస్తారని కమిషనర్ అక్కడ నుంచి వెళ్లిపోయారు. దీంతో కార్మికులు నినాదాలు చేశారు. పోలీసులు కార్మికులను ఈడ్చివేసి యూనియన్ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు బూటుకాళ్లతో కార్మికులను తొక్కుకుంటూ.. అక్కడ నుంచి కార్మికులను బలవంతంగా నెట్టేశారు. యూనియన్ నాయకులను వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్‌ను కొద్దిసేపు లాకప్‌లో ఉంచారు. తరువాత విడిచిపెట్టారు. పోలీసుల అక్రమ అరెస్టులను, కార్మికులను, యూనియన్ నాయకులను దూషించడాన్ని సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ ఖండించారు. కార్మికుల ఆందోళన వద్దకు వచ్చిన కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి, శానిటరి సూపర్ వైజర్ ఎన్.పిచ్చయ్య, ఇన్స్‌పెక్టర్ షేక్ బాజ్జీ.. స్థానిక సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు.

నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి: ఆర్జేడీ

ప్రజాశక్తి-బాపట్ల

పాఠశాల విద్యార్థులకు బోధన పద్ధతులపై అనుసరించాల్సిన నాయకత్వ లక్షణాలను ప్రధానోపాధ్యాయులు పెంపొందించుకోవాలని ప్రాంతీయ విద్యా సంచాలకులు విఏఎన్ సుబ్బారావు అన్నారు. మంగళవారం బాపట్ల విస్తరణ శిక్షణ కేంద్రంలో సర్వ శిక్ష అభియాన్ ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

వైసీపీ గిద్దలూరు అభ్యర్థిగా పోటీ చేస్తా..

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి-గిద్దలూరు

రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్ ఆశీస్సులతో తాను గిద్దలూరు నియోజకవర్గం నుంచే వైసిపి తరపున పోటీలో ఉంటానని ఎమ్మెల్యే అన్నా రాంబాబు స్పష్టం చేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా.. ఆస్తులు పోగొట్టుకున్నా.. కట్టుబట్టలతోనైనా పోటీ చేసి నిలబడతానన్నారు. మంగళవారం జరిగిన ఎమ్మెల్యే అన్నా జన్మదిన వేడుకల సభలో ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. అన్నా రాంబాబు 60వ పుట్టినరోజు వేడుకలు భారీ ఏర్పాట్ల నడుమ అభిమానులు, వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శివపురం సురేంద్రకుమార్, గొర్రె లక్ష్మినారాయణ, బాదం రఘు వీరకుమార్, చెన్నబోయిన రామకష్ణయాదవ్, శివపురం ఆంజనేయులు, కొప్పుల నరసింహులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

తహశీల్దార్ హెచ్చరించినా..
ఆగని ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి వేటపాలెం

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొని.. అక్రమార్కులను తహశీల్దార్ హెచ్చరించినా కూడా.. గంటల వ్యవధిలోనే మళ్లీ యథాతథంగా ఇసుక అక్రమ రవాణా కొనసాగిన వైనం మంగళవారం జరిగింది.

గత 20 రోజుల నుండి వేటపాలెం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామం, పుల్లరపాలెం రెవెన్యూ విలేజ్‌లో 216 జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఇసుక పొలాలలో జేపీ కన్స్ట్రక్షన్స్ పేరుతో రాత్రింబవళ్లు తేడా లేకుండా ఇసుక రవాణా కొనసాగుతోంది. చీరాల ఆర్డీవో సరోజినీదేవి ఆదేశాల మేరకు తహశీల్దార్ అశోక్‌వర్ధన్ క్వారీ దగ్గరికి వెళ్లి అక్రమ రవాణాను నిలిపివేశారు. అక్రమ రవాణా కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన గంటల వ్యవధిలో మరలా ఇసుక రవాణా కొనసాగింది. తప శీల్దారే ఇసుక క్వారీలో ఉన్న రెండు జెసిబిలు, నాలుగు ట్రాక్టర్లను దగ్గర ఉండి బయటకు పంపించారనే ఆరోపణలు వచ్చాయి. తహశీల్దార్‌ను వివరణ కోరగా అక్రమార్కులు పారిపోయారని, తానేమీ వాహనాలను పంపలేదని తెలిపారు.

దర్శి నేతలకు లోకేష్ అభినందనలు

త్వరలో నియోజకవర్గానికి బలమైన అభ్యర్థిని ప్రకటిస్తామని వెల్లడి

ప్రజాశక్తి-దర్శి

దర్శి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నేతలను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందించారు. ఇన్‌ఛార్జి లేకపోయినా నియోజకవర్గంలో యువగళం కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. వినుకొండ నియోజకవర్గం పుచ్చనూతల గ్రామంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, పాదయాత్రకు కీలకపాత్ర వహించిన ముండ్లమూరు మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రావులతో పాటు నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు, క్లష్టర్ ఇన్‌ఛార్జిలతో నారా లోకేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితోనే ముండ్లమూరు మండలంలో పాదయాత్రతో పాటు బహిరంగసభ విజయవంతమయ్యాయన్నారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో పనిచేశారన్నారు. దర్శిలో మనం గెలవబోతున్నామని భరోసా ఇచ్చారు. మంచి మెజార్టీ సాధించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. త్వరలోనే దర్శికి ప్రజల్లో ఉండే బలమైన అభ్యర్థిని ప్రకటిస్తామని వెల్లడించారు. ఎన్నికల తర్వాత ఇన్‌ఛార్జి వ్యవస్థఉండదన్నారు. మండల గ్రామ కమిటీలను బలోపేతం చేస్తామన్నారు. గ్రూపు విభేదాలుంటే వాటిని పక్కనపెట్టాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బాగా ఇబ్బందులు పడ్డ విషయం తెలుసు నన్నారు. దర్శిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. సమావేశంలో దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు బోడపాటి శ్రీనివాసరావు, బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి, చిట్టె వెంకటేశ్వర్లు, నాగులపాటి శివకోటేశ్వరరావు, బి.నెమిలయ్య, మాజీ జడ్పీటీసీలు కొక్కెర నాగరాజు, పౌలు, శంకరాపురం సర్పంచి కోరపాటి ఉమామహేశ్వరీ, సుంకర రాఘవరెడ్డి, సంగా తిరుపతరావు, కే.నాగరాజు పాల్గొన్నారు.

నాయకులతో మాట్లాడుతున్న లోకేష్